
News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :211 | ఖమ్మం | గురువారం సెప్టెంబర్ 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# సునీతకే బీఆర్ఎస్ టికెట్!

## జూబ్లీ హిల్స్ బై ఎలక్షన్.. బరిలో గోపీనాథ్ సతీమణి?

- టికెట్ ఆశించిన విష్ణువర్ధన్ రెడ్డి, పువ్వాడ
- సునీత వైపే మొగ్గు చూపుతున్న గులాబీ పార్టీ
- డివిజన్ల వారీగా ఇన్ చార్జిలను ప్రకటించిన కేటీఆర్
- ఇప్పటికే పలుమార్లు సర్వేలు నిర్వహించిన బీఆర్ఎస్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత బరిలోకి దిగనున్నారు. ఆమె పేరును బీఆర్ఎస్ పార్టీ దాదాపు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఇక్కడి నుంచి మాజీ ఎమ్మెల్యే , దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, రావుల శ్రీధర్ రెడ్డి టికెట్ ఆశించారు. ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గులాబీ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్సీ నేతృత్వంలో ఓ టీమ్ తో సర్వే చేయించారని సమాచారం. దీనిని అత్యంత పకడ్బందీగా నిర్వహించారని తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా అభ్యర్థి ఎవరైతే బాగుంటుందనే ప్రశ్న ఉన్నట్టు సమాచారం. వివరాలు 2లో..

## గాంధీ సరోవర్‌కు రక్షణశాఖ

# భూములివ్వండి

### కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి

- గాంధేయ విలువలకు ప్రతీకగా ప్రాజెక్టు నిర్మాణం
- మూసీ, ఈసా నదుల సంగమం వద్ద గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ
- గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసేలా నాలెడ్జ్ హబ్
- ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, మ్యూజియం కూడా నిర్మిస్తామని వెల్లడి
- రెండ్రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు సీఎం



తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు ఇవ్వాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం (సెప్టెంబర్ 10) ఢిల్లీలో రాజ్‌నాథ్ సింగ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుపై చర్చించారు. మూసీ, ఈసా నదుల సంగమం వద్ద ఈ ప్రాజెక్టు చేపట్ట నున్నట్టు కేంద్రమంత్రికి సీఎం వివరించారు. "ఈ నదుల సంగమం వద్ద గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడతాం. ఇందుకోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించండి" అని కోరారు. "జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు ప్రతీకగా గాంధీ సరోవర్ ప్రాజె క్టు నిర్మాణం చేపడ్తున్నాం. ఈ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, వివరాలు 2లో..

## బతుకమ్మ సంబురాలకు

# 12 కోట్లు..

### జిల్లాకు రూ.30 లక్షలు.. మిగతా నిధులు గ్రేటర్ హైదరాబాద్‌కు



- నేడో, రేపో అధికారిక ఉత్తర్వులు.. ఈ నెల 21 నుంచి 30 వరకు పూల పండుగ
- తొలిరోజు వరంగల్?లోని వేయి స్తంభాల గుడిలో సంబురాలు ప్రారంభం
- గిన్నిస్‌బుక్ రికార్డే లక్ష్యంగా 28న ఎల్బీ స్టేడియంలో 10 వేల మందితో వేడుకలు

వివరాలు 2లో..

## తెలంగాణలో నాలుగు రోజుల

# పాటు భారీ వర్షాలు




- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో రేపు, ఎల్లుండి వర్షాలు వివరాలు 2లో..
- నాలుగు రోజుల పాటు హైదరాబాద్‌లో వర్షం కురిసే అవకాశం

# తెలంగాణ నెత్తిన పిడుగు..

## ఒక్క రోజే 9 మందిని పొట్టన పెట్టుకున్న పిడుగుపాటు

- గద్వాల, నిర్మల్ జిల్లాల్లో ముగ్గురు చొప్పున..
- ఖమ్మం జిల్లాలో ఇద్దరు..భద్రాద్రి జిల్లాలో ఒకరు మృతి
- అయిజలో ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు



రాష్ట్రంలోని పలు చోట్ల బుధవారం (సెప్టెంబర్ 10) పిడుగులు పడడంతో తొమ్మిది మంది చనిపోయారు. రైతులు, కూలీలు పొలాల్లో పనిచేస్తున్న టైంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగులు పడ్డాయి. దీంతో గద్వాల, నిర్మల్ జిల్లాల్లో ముగ్గురు చొప్పున, ఖమ్మం జిల్లాలో ఇద్దరు, భద్రాద్రి జిల్లాలో ఒకరు చనిపోగా.. మరికొందరు గాయపడ్డారు.అయిజ, వెలుగు : గద్వాల జిల్లా అయిజ మండలం మేడికొండ, భూంపురం గ్రామాల శివారులో బుధవారం పిడుగు పడి ముగ్గురు చనిపోగా, మరో నలుగురికి గాయాలు అయ్యాయి. వివరాలు 2లో..

# ఫలించిన లోకేశ్ కృషి..

## ఎట్టకేలకు స్వస్థలాలకు ఏపీ వాసులు

- నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిది: నారా లోకేశ్
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాం
- నేపాల్‌లోని 12 ప్రాంతాల్లో చిక్కుకున్న 217 మంది తెలుగువారు
- మధ్యాహ్నం ఖాట్మండు నుంచి ప్రత్యేక విమానం ద్వారా ఆంధ్రుల తరలింపు
- సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేశ్ వెల్లడి

వివరాలు 2లో..



# దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

- రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ
- ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా సవరణ
- ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం




వివరాలు 2లో..

# డెంగీ డేంజర్ బెల్స్

## 2050 నాటికి 76 శాతం పెరగనున్న కేసులు

- వేడెక్కుతున్న భూమి.. విజృంభించనున్న డెంగీ.. తాజా అధ్యయనంలో కీలక విషయాలు
- ఉష్ణోగ్రతలు పెరిగితే డెంగీ జ్వరాలు పెరుగుతాయని హెచ్చరిక
- వాతావరణ మార్పులే ప్రధాన కారణమని తేల్చిన అధ్యయనం
- ఆసియా, అమెరికా దేశాలపై తీవ్ర ప్రభావం
- ఇప్పటికే ఏటా 46 లక్షల అదనపు కేసులు నమోదు
- ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ డెంగీ వ్యాప్తి అధికం
- వాతావరణ మార్పులను అరికట్టడమే మార్గమన్న శాస్త్రవేత్తలు




వివరాలు 2లో..

# చిచ్చు పెట్టడం కాదు.. ఢిల్లీ వెళ్లి నిధులు తేండి

### బీజేపీకి డీకే శివకుమార్ సవాల్

- మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని అంటూ డీకే శివకుమార్ ఆగ్రహం
- ఢిల్లీ వెళ్లి మేకెదాటు, మహదాయి అనుమతులు తేండంటూ సవాల్
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆరోపణ
- డీకే వ్యాఖ్యలకు ప్రతిపక్ష నేత అశోక ఘాటు కౌంటర్
- రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమన్న అశోక

వివరాలు 2లో..



# మాది రైతు ప్రభుత్వం...

### నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇస్తాం..



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. నిర్మల్ జిల్లాలోని సోన్, బాసర మండలాల్లో దెబ్బతిన్న పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడి నష్టం వివరాలు వివరాలు 2లో..

# ఆటో డ్రైవర్‌లకు దసరా కానుకగా వాహన మిత్ర

- దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర కింద రూ.15వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్న సీఎం చంద్రబాబు
- అనంతపురం లో జరిగిన సూపర్ సిక్స్ ..సూపర్ హిట్ బహిరంగ సభలో చంద్రబాబు ప్రకటన
- ఆటో డ్రైవర్లు ప్రజలకు సేవలందిస్తున్న సామాజిక శ్రామికులు. వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్న చంద్రబాబు



వివరాలు 2లో..

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'.. ఈసీ

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే – ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది.రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## డెంగీ డేంజర్ బెల్స్

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మానవాళి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని ఒక తాజా అధ్యయనం హెచ్చరించింది. వాతావరణ మార్పుల కారణంగా 2050 నాటికి ఆసియా, అమెరికా ఖండాల్లోని అనేక దేశాల్లో డెంగీ కేసుల సంఖ్య ఏకంగా 76 శాతం వరకు పెరిగే ప్రమాదం ఉందని అమెరికా శాస్త్రవేత్తలు తేల్చారు. వాతావరణ మార్పులకూ, డెంగీ వ్యాప్తికీ మధ్య ఉన్న ప్రత్యక్ష సంబంధాన్ని ఈ అధ్యయనం స్పష్టంగా బయటపెట్టింది.వాషింగ్టన్, స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాలతో పాటు అమెరికా జాతీయ ఆర్థిక పరిశోధన బ్యూరోకు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేపట్టారు. వారి విశ్లేషణ ప్రకారం, ఇది కేవలం భవిష్యత్తు ముప్పు మాత్రమే కాదు. ఇప్పటికే 1995 నుంచి 2014 మధ్యకాలంలో నమోదైన డెంగీ కేసుల్లో 18 శాతం పెరుగుదలకు వాతావరణ మార్పులే కారణమని తేలింది. దీనివల్ల ఏటా సగటున 46 లక్షల మంది అదనంగా డెంగీ బారిన పడుతున్నారని అంచనా వేశారు.డెంగీ వైరస్‌ను వ్యాపింపజేసే దోమలు వృద్ధి చెందడానికి, వ్యాధి వ్యాప్తికి సుమారు 27.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత అత్యంత అనుకూలంగా ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. ప్రస్తుతం చల్లగా ఉన్న ప్రాంతాలు వేడెక్కుతున్న కొద్దీ అక్కడ డెంగీ వ్యాప్తి ఒక్కసారిగా పెరిగే ప్రమాదం ఉంది. మెక్సికో, పెరూ, బ్రెజిల్ వంటి దేశాల్లోని అధిక జనాభా కలిగిన చల్లని ప్రాంతాల్లో కేసుల సంఖ్య భారీగా పెరగవచ్చని అంచనా వేశారు."ఉష్ణోగ్రత ప్రభావం మేం ఊహించిన దానికంటే చాలా ఎక్కువగా ఉంది. ఉష్ణోగ్రతలో చిన్న మార్పు కూడా డెంగీ వ్యాప్తిపై పెద్ద ప్రభావాన్ని చూపుతుంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని మనం ఇప్పటికే చూస్తున్నాం" అని అధ్యయన బృందానికి నేతృత్వం వహించిన వాషింగ్టన్ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరిస్సా చైల్డ్స్ తెలిపారు.గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల స్థాయిని బట్టి 2050 నాటికి డెంగీ కేసులు 49 నుంచి 76 శాతం వరకు పెరగవచ్చని ఈ అధ్యయనం హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో కేసుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం కూడా ఉందని, దీనివల్ల దాదాపు 26 కోట్ల మంది ప్రజలు ప్రమాదంలో పడతారని పేర్కొంది. వాతావరణ మార్పులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం, దోమల నియంత్రణ, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, కొత్త డెంగీ వ్యాక్సిన్లను అందుబాటులోకి తేవడం వంటి చర్యల ద్వారా ఈ ముప్పును తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ అధ్యయన వివరాలు "ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్" (%ాచీూూ%) జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, రానున్న నాలుగు రోజులు హైదరాబాద్‌లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈరోజు ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, ప్యారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో నగరవాసులు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. అయితే, భారీ వర్షం కారణంగా రహదారులపై నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## చిచ్చు పెట్టడం కాదు.. ఢిల్లీ వెళ్లి నిధులు తేండి

కర్ణాటకలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ప్రజలను విడదీసి, మత విద్వేషాలతో చిచ్చు పెట్టడమే బీజేపీ నేతల పని అని, వారికి రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ లేదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా విమర్శించారు. దమ్ముంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల అనుమతులు తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు. శివకుమార్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత ఆర్. అశోక అంతే ఘాటుగా బదులిచ్చారు.మీడియాతో మాట్లాడిన శివకుమార్, బీజేపీ నేతల తీరుపై మండిపడ్డారు. "బీజేపీ నేతలు రాజకీయాలు చేయడం తప్ప ఇంకేం చేస్తారు? మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం వారికి అలవాటుగా మారింది. వారికి నిజంగా రాష్ట్రంపై ప్రేమ ఉంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి రావాల్సిన పన్నుల వాటా, ఉపాధి హామీ నిధులు తీసుకురావాలి. మేకెదాటు, మహదాయి సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించాలి" అని సవాల్ విసిరారు.మద్దూరులో గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన రాళ్ల దాడి ఘటన గురించి విలేకరులు ప్రశ్నించగా, తాను రాష్ట్రం బయట ఉన్నందున పూర్తి వివరాలు తెలియవని, సమాచారం లేకుండా స్పందించనని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ సైల్ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. కేవలం కాంగ్రెస్ నేతలను ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి దాడులు చేస్తున్నారని ఆరోపించారు. 2010 నుంచి విచారణలో ఉన్న కేసులో ఇప్పుడు అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

**డీకే వ్యాఖ్యలకు అశోక కౌంటర్**

డీకే శివకుమార్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత ఆర్. అశోక తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ నేతలకు ఐదేళ్లు ఏ పనీ లేదు. ఇప్పుడు కర్ణాటకలో వాళ్లు అధికారంలో ఉండేది మరో రెండేళ్లే. వాళ్లు ఎన్ని ప్రకటనలైనా చేసుకోనివ్వండి. రెండేళ్ల తర్వాత బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం వస్తుంది, అప్పుడు కాంగ్రెస్ నేతలకు మేమే పని చెబుతాం" అంటూ ఆయన ఘాటుగా బదులిచ్చారు.

ఇదిలా ఉండగా, గ్రేటర్ బెంగళూరు అథారిటీ (జీబీఏ) కింద ఏర్పడిన కొత్త మున్సిపాలిటీలకు మంత్రులను నియమించడంపై డీకే స్పందించారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలకే పరిమితం కాకుండా, మొత్తం జిల్లా బాధ్యతలు చూడాలని, పార్టీ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## తెలంగాణ నెత్తిన పిడుగు.. ఒక్క రోజే 9 మందిని పొట్టన పెట్టుకున్న పిడుగుపాటు

- మొదటి పేజి తరువాయి

గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పార్వతమ్మ (22), సర్వేశ్ (20), సౌభాగ్యమ్మ (40)తో పాటు రాజు, జ్యోతి, తిమ్మప్ప, కావ్య కలిసి ఆంజనేయులు అనే రైతుకు చెందిన పత్తి చేనులో పని చేసేందుకు వెళ్లారు. సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన చిన్నపాటి వర్షం పడింది. దీంతో కూలీలు సమీపంలో ఉన్న చెట్టు కిందికి వెళ్లారు. ఈ టైంలో చెట్టుపై పిడుగు పడడంతో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. చుట్టుపక్కల రైతులు గమనించి గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో పాటు, గాయపడిన వారిని అయిజ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ పరీక్షించిన డాక్టర్లు పార్వతమ్మ, సర్వేశ్, సౌభాగ్యమ్మ చనిపోయినట్లు నిర్ధారించారు. మిగిలిన నలుగురిని గద్వాల హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

**నిర్మల్ జిల్లాలో దంపతులతో పాటు బంధువు..**

పెంబి, వెలుగు : నిర్మల్ జిల్లా పెంబి మండలం గుమ్మేనా ఎంగ్లాపూర్ గ్రామంలో బుధవారం పిడుగుపడడంతో దంపతులతో పాటు వారి బంధువు అక్కడికక్కడే చనిపోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఆలకుంట ఎల్లయ్య (50), ఆలకుంట లక్ష్మి (45) దంపతులు. వారు తమ బంధువు బండారి వెంకటి (60)తో కలిసి బుధవారం గ్రామ శివారులోని ఓ వ్యక్తికి చెందిన పత్తి చేనుకు కావలి కాసేందుకు వెళ్లారు. వారు మంచె వద్ద ఉన్న టైంలో ఒక్కసారిగా పిడుగు పడడంతో ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు.

**భద్రాద్రి జిల్లాలో రైతు...**

గుండాల, వెలుగు : పిడుగుపాటుకు ఓ రైతు మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం చీమలగూడెంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. గ్రామానికి చెందిన నరసయ్య (58)మంగళవారం సాయంత్రం మక్కజొన్న చేనుకు కాపలాగా వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చేను వద్దకు వెళ్లి చూడగా.. చనిపోయి కనిపించాడు. నరసయ్య చేను వద్దకు వచ్చిన టైంలో పిడుగు పడడం వల్లే చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

**ఖమ్మం జిల్లా మధిరలో ఒకరు, సత్తుపల్లిలో మరొకరు..**

ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన గడిపూడి వీరభద్రరావు (55) బుధవారం మధ్యాహ్నం తన మిర్చి పొలంలో పనిచేస్తున్నాడు. ఈ టైంలో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగు పడడంతో వీరభద్రరావు అక్కడికక్కడే చనిపోయాడు. సత్తుపల్లి మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ధరావత్ మహేశ్ (33) బుధవారం పశువులను తోలుకొచ్చేందుకు చేను వద్దకు వెళ్లాడు. ఈ టైంలో పిడుగు పడడంతో మహేశ్ అక్కడికక్కడే చనిపోయాడు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని కొమ్మినేపల్లిలో పిడుగు పడడంతో అదే గ్రామానికి చెందిన రైతు గుగులోత్ బావ్ సింగ్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు 108లో ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు.

# జూబ్లీ హిల్స్ బై ఎలక్షన్.. బరిలో గోపీనాథ్ సతీమణి?

- మొదటి పేజి తరువాయి

పలు సర్వేలను క్రోడీకరించుకొని సునీతకే చాన్స్ ఇవ్వాలని పార్టీ అధినాయకత్వం నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. సానుభూతి సెంటిమెంట్ కూడా కలిసి వస్తుందని పార్టీ భావిస్తోందని పార్టీకి చెందిన ఓ కీలక నేత వెల్లడించారు.

**తెలంగాణ భవన్ లో నిర్వహించిన సమావేశానికి సునీతను ఆహ్వానించారు.**

ఆమె సమక్షంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ మీటింగ్ లోనూ మాజీ మంత్రి తలసాని ఇదే విషయాన్ని వెల్లడించారు. సునీత బరిలోకి దిగబోతున్నారని, ఆమెను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**ఆరు డివిజన్లకు ఇన్ చార్జిల నియామకం**

జూబ్లీ హిల్స్ సెగ్మెంట్ పరిధిలో ఆరు డివిజన్లున్నాయి. గులాబీ పార్టీ వాటికి ఇన్ చార్జిలను నియమించింది. రహమత్ నగర్ కు తక్కెళ్ల పల్లి రవీందర్ రావును, యూసూఫ్ గూడాకు పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి, బోరబండ కు వివేక్ గౌడ్ ను, షేక్ పేటకు దాసోజు శ్రీవణ్? ను, వెంగళరావు నగర్ కు సుధీర రెడ్డిని, ఎర్రగడ్డకు మాధవరం కృష్ణారావును నియమించారు. వీళ్లంతా సమిష్టిగా పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సూచించడం గమనార్హం.

**ఇప్పటికే కూతుళ్ల ప్రచారం**

మాగంటి సునీతను గెలిపించాలని కోరుతూ ఆమె కూతుళ్లు మాగంటి అక్షర, మాగంటి దిశిర విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లి తమ తల్లికి ఓట్లు వేయాలని అభ్యర్థిస్తుండటం విశేషం. ఇదే క్రమంలో సోషల్ మీడియాలోనూ పోస్టులు పెడుతున్నారు.

**త్వరలో కేసీఆర్ అభ్యర్థిని ప్రకటిస్తారు: కేటీఆర్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరనేది త్వరలోనే పార్టీ చీఫ్ కేసీఆర్ ప్రకటిస్తారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఇవాళ తెలంగాణ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి అంతా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశానికి టికెట్ ఆశిస్తున్న వారిలో కేవలం మాగంటి సునీత మాత్రమే రావడం కొసమెరుపు.

# బతుకమ్మ సంబురాలకు 12 కోట్లు..

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఈ ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతున్నది. ఇందుకోసం రూ.12 కోట్ల నిధులను కేటాయించాలని నిర్ణయించింది. ఈ మేరకు నేడో, రేపో అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. ప్రతి జిల్లాకు రూ.30 లక్షల చొప్పున నిధులు కేటాయించనుండగా.. మిగిలిన నిధులను గ్రేటర్ హైదరాబాద్‌లో నిర్వహించే వేడుకలకు వినియోగించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

కాగా, ఈ నెల 21 నుంచి 30 వరకు తొమ్మిది రోజులపాటు పూల పండుగ జరగనున్నది. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి చిహ్నంగా నిలిచే వరంగల్‌లోని వేయి స్తంభాల గుడిలో ఈ నెల 21వ తేదీన బతుకమ్మ సంబురాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ఆ రోజు నుంచి రాష్ట్రంలోని పలు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

గిన్నిస్ రికార్డు లక్ష్యంగా ఎల్బీ స్టేడియంలో భారీ వేడుక

తెలంగాణ సంప్రదాయాలను అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పాలన్న సంకల్పంతో ఈ సారి బతుకమ్మ సంబురాలను ఘనంగా జరిపేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా ఈ నెల 28న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా జీహెచ్ఎంసీ ఈ సంబురాలను నిర్వహించనున్నది.

ఇందులో స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని 30 సర్కిళ్ల నుంచి మహిళలను తరలించేందుకు 150 బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ వేడుకకు హాజరయ్యే మహిళలకు ప్రత్యేక ట్యాగ్‌లు కేటాయించనున్నారు. గిన్నిస్ రికార్డు సాధనకు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**చీరల పంపిణీ,కళాఖండాల ప్రదర్శన, ఫుడ్ ఫెస్టివల్..**

బతుకమ్మ వేడుకలు పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్‌లోని 11 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నది. ఈ పంపిణీ కార్యక్రమాన్ని సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు పర్యవేక్షించనున్నారు. 27న హైదరాబాద్?లో ?ట్యాంక్ బండ్ వద్ద ఈవెనింగ్ బతుకమ్మ కార్నివాల్, హుస్సేన్‌సాగర్‌లో 'ఫ్లోటింగ్ బతుకమ్మ' ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నది.

29న పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీలు, 30న ట్యాంక్ బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, ఫ్లోరల్ హోలీ, 28న బతుకమ్మ సైకిల్ రైడ్, 29న ?మహిళల బైకర్స్ రైడ్, 30న ?విన్టేజ్ కార్ ర్యాలీ నిర్వహించనున్నారు. 30న ట్యాంక్‌బండ్ వద్ద గ్రాండ్ పూల పండుగ నిర్వహించనున్నారు. తెలంగాణ చేతివృత్తుల కళాఖండాల ప్రదర్శన, నెక్లెస్ రోడ్డులో మూడు రోజుల పాటు తెలంగాణ వంటకాలతో స్పెషల్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయనున్నారు.

# ఆటో డ్రైవర్‌లకు దసరా కానుకగా వాహన మిత్ర

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్తను అందించారు. దసరా పండుగ సందర్భంగా ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా "వాహన మిత్ర" పథకాన్ని ఆయన ప్రకటించారు. ఈ పథకం కింద ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

అనంతపురంలో నిన్న జరిగిన "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న ఎన్నికల సమయంలో ఇచ్చిన స్త్రీ శక్తి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) హామీని అమలు చేసింది. ఈ పథకానికి మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అయితే, మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో పట్టణ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లకు గిరాకీ తగ్గిపోయింది. దీనితో ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లు రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతున్న తరుణంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఈ కీలక ప్రకటన చేశారు.

ఈ సందర్భంగా సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, సంక్షేమం ఓట్ల కోసమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఉండాలని అన్నారు. ఆటో డ్రైవర్లు ప్రజలకు సేవలందిస్తున్న సామాజిక శ్రామికులని, వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర పథకాలను వివరించారు. స్త్రీ శక్తి పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 5 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగాయని ఆయన తెలిపారు. తల్లికి వందనం పథకం

కింద పిల్లల సంఖ్య మేరకు తల్లులకు రూ.15 వేల చొప్పున అందిస్తున్నామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద రూ. 47 లక్షల మంది రైతులకు నేరుగా నగదు జమ చేయడం జరిగిందని అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సహా పలువురు కేంద్ర మంత్రులు, మంత్రులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఫలించిన లోకేశ్ కృషి..

అమరావతి, సెప్టెంబర్ 10: యువత నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో నేపాల్ అట్టుడికిపోతుంది. దీంతో నేపాల్‌లో చిక్కుకుపోయిన ఆంధ్రప్రదేశ్ వాసులను స్వస్థలాలకు తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి ఫలించింది. తొలి విడతగా భారత్ లోని బీహార్ సరిహద్దుకు 22 మంది తరలింపునకు చర్యలు ప్రారంభ మైనాయి. ఏపీ వాసులను ఈ సరిహద్దు ప్రాంతానికి తరలించేందుకు నేపాల్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇక మిగిలిన వారిని గురువారం నేపాల్ నుంచి భారత్ కు తరలించేందుకు రంగం సిద్ధమైంది. అందుకోసం నేపాల్ రాజధాని ఖాట్మాండూ నుంచి ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేస్తున్నారు. మరో వైపు ఆర్టీజీఎస్ ద్వారా నేపాల్ లోని తెలుగు వారిని గుర్తించామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం అమరావతిలో వెల్లడించారు. నేపాల్‌లో తెలుగువారి కోసం ఏపీ భవన్‌లో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారిని స్వస్థలాలకు తీసుకు వచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. నేపాల్ లోని 12 ప్రాంతాల్లో మొత్తం 217 మంది ఆంధ్రప్రదేశ్ వాసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఖాట్మాండ్ నుంచి గురువారం మధ్యాహ్నం వారిని స్వస్థలాలకు తీసుకు వస్తామన్నారు. నేపాల్ లోని ఏపీ వాసులతో నిత్యం ఫోన్‌లో మాట్లాడుతున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.ఈ సందర్భంగా నేపాల్ లోని తెలుగు వారికి మంత్రి నారా లోకేష్ భరోసా కల్పించినట్లు వివరించారు. నేపాల్‌లో చిక్కుకు పోయిన తెలుగు వారిని తీసుకు వచ్చేందుకు ఆర్టీజీఎస్‌లో సీఎస్, ఉన్నతాధికారులతో నారా లోకేశ్ సమీక్షించిన సంగతి తెలిసిందే. అలాగే ఇదే అంశం పై ఏపీ భవన్ అధికారులతో సైతం మంత్రి నారా లోకేష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బిహార్ సరిహద్దులకు చేరుకున్న ఏపీ వాసులను దిల్లీకి తరలించి అటు నుంచి ఏపీ లోని స్వస్థలాలకు తీసుకు వచ్చేందుకు ఏపీ భవన్ అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

నేపాల్ నుంచి విశాఖ.. అటు నుంచి కడపకు విమానం..నేపాల్‌లో చిక్కుకు పోయిన తెలుగు వారిని తీసుకు వచ్చేందుకు ప్రత్యేక విమానాన్ని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. 220 సీట్లు కెపాసిటీ ఉన్న ఇండిగో విమానాన్ని దిల్లీలో స్టాండ్ బైగా ఉంచామని మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, వంగలపూడి అనిత వెల్లడించారు. ఇప్పటి వరకూ 217 మంది వివిధ ప్రాంతాల్లో ఉన్నారని.. వారితో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని చెప్పారు. వీరిలో 173 మంది ఖాట్మాండూ లోనే ఉన్నారన్నారు. హితౌడాలో 22 మంది, పోక్ హారాలో

10 మంది, సిమికోట్ లో 12 మంది ఉన్నారని వివరించారు. వీరిని రప్పించేందుకు నేపాల్ ఆర్మీతో, బిహార్ అధికారులు, పౌర విమాన యాన శాఖ అధికారులతోపాటు దిల్లీ భవన్ అధికారులతో చర్చించామని చెప్పారు. నేపాల్‌లో చిక్కుకున్న వారిలో విశాఖకు చెందిన 42 మంది, విజయనగరానికి చెందని 34 మంది, కర్నూలుకు చెందని 22 మంది ఉన్నారని.. మిగిలిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారిగా గుర్తించామని తెలిపారు. నేపాల్‌లో మొత్తం ఆర్మీ కంట్రోల్‌కు తీసుకుందన్నారు. గురువారం ఉదయం 6 గంటల వరకూ కర్ఫ్యూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఖాట్మాండూ నుండి గురువారం మధ్యాహ్నం ఒక ఫ్లైట్ ద్వారా విశాఖకు, అక్కడి నుండి కడపకు తీసుకువస్తామని వివరించారు. నేపాల్‌లోని తెలుగు వారికి ఎటువంటి గాయాలు కాలేదన్నారు. వారంతా సురక్షితంగా ఉన్నారని చెప్పారు.

## గాంధీ సరోవర్‌కు రక్షణశాఖ భూములివ్వండి

- మొదటి పేజి తరువాయి

ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మిస్తాం" అని రాజ్‌నాథ్‌కు సీఎం రేవం త్ వివరించారు. సీఎం వెంట ఎంపీలు బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## మాది రైతు ప్రభుత్వం...

- మొదటి పేజి తరువాయి

తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని హామీ ఇచ్చారు. పంట నష్టంపై ఆఫీసర్లు ఇప్పటికే ప్రాథమిక అంచనాలు రూపొందించారని, పూర్తిస్థాయి నివేదిక అందగానే పరిహారం విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పంట నష్టంపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సమీక్ష నిర్వహించి వ్యవసాయ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు.

మంత్రి వెంట కలెక్టర్ అభిలాష అభినవ్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్‌కుమార్, ఎంపీ గొడం నగేశ్, డీసీసీ ప్రెసిడెంట్ శ్రీహరిరావు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, రాష్ట్ర మాజీమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్, విఠల్ రెడ్డి ఉన్నారు.

## టీ యు జెఏసి ఆధ్వర్యంలో.
## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర టి యు జేఏసీ సమక్షంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమంలో టియు జేఏసీ జిల్లా అధ్యక్షులు గాజుల యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధ మల్ల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా నాయకురాలు పిట్టల విజయలక్ష్మి, మండల గౌరవ సలహాదారులు పబ్బు లక్ష్మయ్య గౌడ్ పాల్గొన్నారు.ద

## ఘనంగా తెలంగాణ వీరనారి శ్రీ చాకలి ఐలమ్మ వర్ధంతి



సి కె న్యూస్ సెప్టెంబర్ 10: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర
రైతాంగంపై జరిగిన అన్యాయాలకు, జమీందారీ అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తి పోరాడిన ఒక సాధారణ మహిళ ఎలా ప్రజలకి ప్రేరణగా మారగలదో ఐలమ్మ గారి జీవితమే నిదర్శనమని చెప్పారు.ఆమె త్యాగాలు, పోరాటం ఈ తరం యువతకు,ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ ఉద్యమంలో వీరనారుల పాత్ర మరువలేనిదని, చాకలి ఐలమ్మ వంటి మహనీయుల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు.ప్రభుత్వం చాకలి ఐలమ్మ గారి పేరును మరింతగా ప్రజల్లో నిలిపేలా సాంస్కృతిక, విద్యా రంగాల్లో కార్యక్రమాలు చేపట్టాలి అని సూచించారు.
ఈ కార్యక్రమంలో కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




సెప్టెంబర్ 10 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించవద్దని నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో గిరిజనుల నిరసనలి
నారాయణఖేడ్ మండల మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ గారి ఆధ్వర్యంలో లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించవద్దని బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గం లో నిరసన కార్యక్రమం చేపట్టారు ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీ సోయం బాపూరావు మరియు తేళ్ళాం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే మరియు నాయకులు లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినారు ఈ పిటిషన్ పై సుప్రీంకోర్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది వారిని కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా కోరారు ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు చెప్పుల దండలు వేసి గాడిదలపై ఊరేగింపి దిష్టిబొమ్మలు దహనం చేసినారు లంబాడాలను రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చారు కానీ ఈ కాంగ్రెస్ నాయకులు మరియు ప్రభుత్వం లంబాడాలను ఎస్టీ జాబితాలోంచి తొలగించి వారికి తీవ్ర అన్యాయాన్ని చేయాలని చూస్తున్నారు.
?? స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మరియు జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షెట్కర్ గారు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి లంబాడోళ్ళ పక్షాన పోరాడవలసిందిగా కోరారు.
లంబాడాల రిజర్వేషన్లను తొలగించిన ఎడల తీవ్ర అన్యానికి లోనవుతారని మరియు 70 మంది ఎమ్మెల్యేలను, 8 మంది ఎంపీలను గెలుపోటములపై ప్రభావం చేసే సత్తా లంబాడలకు కలదు అన్నారు మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 12లక్షల పైచీలుకు జనాభా ఉందన్నారు వెంటనే వారి పిటిషన్ వెనక్కి తీసుకొని లంబాడాలకు న్యాయం చేయవలసిందిగా కోరారు లేదంటే రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, రాజు నాయక్, సర్దార్ నాయక్, రాజు నాయక్, మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారులి

# భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం-.

● ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలించాలని నిరసన వ్యక్తం చేశారు... చాప కింద నీరులా ప్రవహిస్తున్న డ్రగ్స్ దందా కోట్ల రూపాయల మాఫియాగా ఎదుగుతుంటే డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడిన ఈగల్, నార్కోటిక్ ,ఎన్ఫోర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వంటి సంస్థలు ఏం చేస్తున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) నేతలు
ప్రశ్నించారు.
ఇటీవల చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో కోట్లు విలువ చేసే డ్రగ్స్, సంబంధిత కెమికల్స్ పట్టుబడటం సిగ్గు చేటు అని, డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలను నిర్మూలించాలని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో ప్రభుత్వం తక్షణమే విస్తృత తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ తయారు చేస్తున్న, సరఫరా చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ
షహీద్ భగత్ సింగ్ సెప్టెంబర్ 28న మన దేశంలో జన్మించారని, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. విద్యార్థులకు,యువతకు ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను,చెడు అలవాట్లను విడనాడాలని, అందుకే భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా స్టాప్ డ్రగ్స్ -స్టార్ట్ స్పోర్ట్స్ అనే కార్యక్రమంతో ముందుకెళ్లాలని పిలుపునిస్తున్నాం.
అదే విధంగా అతి తక్కువ సమయంలో యువకులను లోబరచుకొని, యువతను నిర్వీర్యం చేసే డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన వ్యక్తులు, కుటుంబాలు తద్వారా సమాజమే సంక్షోభానికి గురవుతుందని, వీటిపట్ల కఠినంగా వ్యవహరించి డ్రగ్స్ నిర్మూలనలో తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేనని వారు డిమాండ్ చేశారు. చర్లపల్లిలోని వాగ్దేవి ల్యాబ్ యాజమాన్యాన్ని ప్రధాన నిందితుడు శ్రీనివాస్, విజయ్ ఓలేటి, తానాజి పట్వారీ తదితరులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. రాష్ట్రంలో అనుమతి లేని కెమికల్ ,ఫార్మా ఇతర కంపెనీలపై దృష్టి పెట్టాలని అనుమతి లేని ఫ్యాక్టరీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసుకోవడానికి రెంట్ లకు, లీజుకు ఇస్తున్న యజమానులు బాధ్యతను మరువకుండా ఆయా పరిశ్రమల్లో ఏమి తయారు చేస్తున్నారో ముందుగా పరిశీలించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ ను అరికట్టడంలో చొరవ చూపిస్తున్నా ఆయా శాఖల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అటువంటి అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి, మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు, సాయి, రేవంత్, పోలపాక యాదయ్య, సల్వాద్రి రవీందర్, బొడిగ సుదర్శన్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సమావేశం



సెప్టెంబర్ 10 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండలం దుబ్బాక నియెజకవర్గం మెదక్ జిల్లా " ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సమీక్ష సమావేశం చేగుంట మండలం కర్నన్ పల్లీ ఎల్లమ్మ టేంపుల్ వద్ద కార్యక్రమం
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి జాతీయ కార్యదర్శి మెదక్ జిల్లా ఇన్చర్జి బోజ సైదులు మాదిగ మాట్లాడుతూ ఈ నెల రోజులపాటు మండలాలకు ఇన్చార్జ్లను నియమించడం జరుగుతుంది గురువారం 11-09-25న ఉదయం 10:30 %గావీ% చేగుంట మండలంలో వికలంగుల. అసర. చేనేత. గిత. బిడీ. ఓంటరి. వితంతువు. పింఛన్ దరుల తహసీల్దార్ కార్యలయం ముట్టడి దిక్ష జరుగుతుంది. వచ్చేనెల 15 వ తేదీన వికలాంగుల మహా గర్జన ఉన్నది కాబట్టి ప్రతి ఒక్క మండల ఇన్చార్జిలు నేను నియమించిన వాళ్లంతా పనులో ఉండాలని అదేవిధంగా గ్రామస్థాయిలో కూడా నిరసన కార్యక్రమాలు కూడా చేయవలసిన అవసరం ఉంది ఏదైతే మాట ఇచ్చినా గౌరవ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారు మాటను నిలపేటుకొలని డిమాండ్ చేశారు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ప్రతి మండల కేంద్రంలో దీక్షలు ఉన్నందున ప్రతి గ్రామంలో పెన్షన్ ధరలతో నిరసన కార్యక్రమాలు ఉన్నాయి కాబట్టి వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మండల నాయకులు మరియు సీనియర్ నాయకులు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంచేయాల్సిందిగా
విజ్ఞప్తి. ఈకార్యక్రమం. ఎమ్మార్పీఎస్. చేగుంట మండల అధ్యక్షుడు కొలుపుల రామస్వామి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ గళ్ళ మురళి మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చేట్లపల్లి యాదగిరి మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దండోలు సామెల్ మాదిగ.మండల కొశద్దికారి బక్క సాయి బాబా. కొన్మండ శంకర్.గునీ శ్రీను.ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ. వికలాంగుల జిల్లా అధ్యక్షులు పాండు మాదిగ. మహిళ అధ్యక్షులు మాధవి మాదిగ. మహిళా విభాగం సరూప. భూమయ్య. జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లేష్ మాదిగ. తూప్రాన్ రాములన్న. రమేష్ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు


## తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్) సెప్టెంబర్ 10, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలి అని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాటస్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు.
చాకలి ఐలమ్మ చూపిన దారి స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకత్వం చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆమె జీవితం నుంచి తీసుకునే స్ఫూర్తి నేటి తరాలకి మానవ విలువలు, సామాజిక న్యాయం, ధైర్యసాహసాల పాఠం నేర్పుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, బీసీ సంఘ నాయకులు అజిత్ కుమార్, ముదిగొండ రాంబాబు, సర్వేష్, జంగంపల్లి రాజు, దురిశెట్టి కుమార్, విజయలక్ష్మి, కొదుమూరి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి మరియు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగరన్న..



మంచిర్యాల నియోజకవర్గం... సెప్టెంబర్ 10 ( సీ కే న్యూస్)లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని మోదెల (గ్రామానికి)చెందిన %ట%.శాంత గారికి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 1,00,000/- లక్షల రూపాయల విలువ గల %చూజ% ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు గారు..

## గాయపడ్డ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆరెస్ రాష్ట్ర నాయకులు కె హెచ్ ఆర్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :
ఆత్మకూరు(యం):- ఈ రోజు మండలంలోని కూరేళ్ల గ్రామానికి చెందిన గడ్డం రవి గారు మూడు రోజుల క్రితం వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో ప్రమాదశస్థు ట్రాక్టర్ పైన నుండి జారీ పడి వారి చేతి ట్రాక్టర్ టైర్ కింద పడటంతో చేతికి గాయం అయ్యి నాగోల్ సాయి మారుతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని కూరేళ్ల తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ గారు పరామర్శించారు అనంతరం వారి కుటుంబానికి %ఖఌ=% ఫౌండేషన్ చైర్మన్ బిఆరెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో 10,000/- ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించటం జరిగింది.

## మండల కేంద్రంలో ఎస్ ప్రిన్స్ మెడికల్ హాల్ ప్రారంభోత్సవం.

ప్రారంభికులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 10 .యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎస్ ప్రిన్స్ మెడికల్ హాలును ఘనంగా స్థానిక ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు,మీడియా ద్వారా షాపు ఓనర్ గుండాల శ్రీకాంత్ మాట్లాడుతూ వలిగొండ మండల పరిసర గ్రామాలకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల టాబ్లెట్లు మెడిసిన్ మా షాపులో లభించునని కష్టమర్లు మండల ప్రజలు గమనించాలని కోరినారు,షాపు ప్రారంభోత్సవంలో మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ మాజీ ఎంపీపీ రమేష్ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గుండాల సత్యనారాయణ గుండాల శ్రీకాంత్ గుండాల మల్లేశం గుండాల వెంకటేశం గుండాల శ్రీను గుండాల శ్రీనివాస్ గుండాల సాయిరాం గుండాల లావణ్య గంధ మల్ల గోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధ మల్ల నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు బోడిగ నరసింహ మాజీ సర్పంచ్ గంధం మల్ల దానయ్య మాజీ ఎంపీటీసీ బొడిగె సాయిలు గంధ మల్ల బాలయ్య గంధ మల్ల బ్రహ్మయ్య బొడిగె లింగస్వామి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన



● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 10, సెప్టెంబర్ 5 ( సీ కే న్యూస్)2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలోని పుష్కర్ ఘాట్ ను మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది

## మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జడ్పీ హైస్కూల్లో. టీచర్స్ డే సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు.

ఉత్తమ ఉపాధ్యాయులు కు అవార్డులు ప్రశంస పత్రాలు శాలువాలను డోనరుగా ఇంద్రసేనారెడ్డి ఏర్పాటు చేసినారు.

మండలం ఎంఈఓ సుంకోజు భాస్కర్ సమక్షంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు పసల విజయ్ ఆనంద్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేసి అవార్డులు ప్రశంస పత్రాలు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసినారు.

ఉత్తమ ఉపాధ్యాయులు అందరూ కలిసి ఎమ్మెల్యేని శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు,అవార్డు డోనర్ ఇంద్రసేనారెడ్డిని సుంకోజు భాస్కర్ సమక్షంలో శాలువాతో ఉత్తమ ఉపాధ్యాయులు సన్మానం చేసినారు, పిఆర్టియు మండల అధ్యక్షులు పసల విజయ్ కీ శుభాకాంక్షలు తెలిపినారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## నారపల్లి లో నీ ఘన శ్రీ హాస్పిటల్ జి.ఎస్ ఎస్ హాస్పిటల్ లో ఆధ్వర్యంలో సుశ్రుత గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

జి.ఎస్ ఎస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రఘురాం నాయక్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు మండల కేంద్రంలోని వై బి ఆర్ ఫంక్షన్ హాల్ లో నారపల్లి లోని గణ శ్రీ సాయి హాస్పిటల్ ( జి ఎస్ ఎస్ ) హాస్పిటల్ ఆధ్వర్యంలో సుశ్రుత గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా జి ఎస్ ఎస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రఘురాం నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం వైరల్ ఫివర్స్ , దగ్గు , జలుబు , టైఫాయిడ్ , డెంగ్యూ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో జి ఎస్ ఎస్ హాస్పిటల్ డైరెక్టర్లు సూర్య వంశీ , మధు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ , జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , జిల్లా నాయకులు అంబటి రాజయ్య , మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్ , గుర్రం మల్లేష్ , జి ఎస్ ఎస్ హాస్పిటల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఫణి కుమార్ , జి ఎస్ ఎస్ మార్కెటింగ్ పి ఆర్ ఓ లు నవీన్ , రవి , గోపి , శివ , సుశ్రుత గ్రామీణ వైద్యులు అశోక్ , శ్రీనివాస్ , అంజిరెడ్డి , దేవదాస్ , లక్ష్మణ్ , అత్రి , శ్రీనివాస్ , ప్రసాద్ , నాగరాజు , శ్రీనివాస్ , రాజ్ కుమార్ , ఎల్లారెడ్డి , మధు , రాజు , మచ్చగిరి , చందు , శ్యామ్ బాబు , శ్రావణ్ కుమార్ , ఉపేందర్ , నరేష్ , మధు , తదితరులు పాల్గొన్నారు .

## స్వాస్థ్ నారీ- శ్వసక్త్ పరివార్ అభియాన్ విజయవంతం చేయాలి.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), సెప్టెంబర్ 10,మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా, బలంగా నిలుస్తుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 'స్వాస్థ్ నారీ %-% శ్వశక్త్ పరివార్ అభియాన్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోస్వాస్థ్ నారీ %-% శ్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.

వైద్య శిబిరాలు నిర్వహించుటకు గాను విస్తృత ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళల ఆరోగ్య రక్షణలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని పల్లె దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల పరిధిలోని ప్రతి మహిళకు ఈ వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు.

మారిన జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు కారణంగా మహిళలు అధికంగా బీపీ, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, పిసిఒడి, రుతుక్రమణ సమస్యలు వంటి వ్యాధులకు గురవుతున్నారని, ఈ హెల్త్ క్యాంపుల ద్వారా రోగనిర్ధారణ జరిగితే వెంటనే తగిన చికిత్స, అవసరమైన మందులు అందించ బడతాయని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య మహిళ, ఎన్‌సీడీ సెంటర్లు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని వివరించారు.

ప్రతి ఆయుష్ ఆరోగ్య మందిరంలో ఔషధ మొక్కలను వాటి పేర్లతో ప్రదర్శించి, మహిళలకు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. యుక్త వయసు గల మహిళలకు అవగాహన కార్యక్రమాల లో భాగంగా, పిసిఒడి, నెలసరి సమస్యలు మరియు మహిళా ఆరోగ్యంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే, అక్టోబర్ 1న జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు.

ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులు సమన్వయంతో నిర్వహించబడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మహిళకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, పోషకాహార ప్రాధాన్యం, జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణ, శక్తివంతమైన కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా,మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీకాంత్, వైద్యులు మరియు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ గురించి అవగాహన



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) సెప్టెంబర్ 10 ,

తెలంగాణలో గృహ నిర్మాణ పథకాలలో ప్రధానమైనది ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గృహ భద్రత కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. గతంలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించిన తర్వాత బిల్లులు రావడంలో ఆలస్యం ఎదుర్కొనడం సాధారణమైంది. దీనికి కారణం అధికారులు స్వయంగా స్థలానికి వెళ్లి ఇళ్ల ఫోటోలు తీసి నివేదిక పంపడంలో ఆలస్యం కావడం.ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త సౌకర్యం కల్పించింది. ఇకపై అధికారులు ఫోటోలు తీయకుండానే, లబ్ధిదారులే యాప్ ద్వారా ఇళ్ల చిత్రాలు అప్లోడ్ చేసే అవకాశాన్ని కల్పించారు. ఆ ఫోటోల ఆధారంగా బిల్లులు విడుదల చేస్తారు. ఈ విధానం వల్ల ఆలస్యం తగ్గి, లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందుతుంది.

బుధవారం టేకులపల్లి మండలం టేకులపల్లి గ్రామపంచాయతీ, కార్యాలయం లో ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ గురించి లబ్దిదారులకు అవగాహన కల్పించారు . మొబైల్ యాప్ లో ఏ విధంగా ఇళ్ల ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలో లబ్ధిదారులకు వివరంగా వివరించారు . ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, హౌసింగ్ ఏ ఈ గణేష్, పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## రుక్మిణమ్మకు నివాళులర్పించిన టీసీసీ రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాదరావు..



తల్లాడ సెప్టెంబర్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నపల్లి రుక్మిణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోశాధికారి పాస్టర్ మేకల ప్రసాదరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీసీసీ తల్లాడ మండల సలహాదారు దారా సంతోష్ ఉన్నారు.

## నేటి మహిళా లోకానికి స్ఫూర్తి వీరనారి ఐలమ్మ...

● ఐద్వా జిల్లా అధ్యక్షులు డి. సీత లక్ష్మి....
● ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి సభ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట పటిమ నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.సీతాలక్ష్మి అన్నారు. చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటాని కి ఐద్వా సీనియర్ నాయకులు ఎన్.లీలావతి, సక్కుబాయి లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో డి సీతాలక్ష్మి మాట్లాడుతూ నాడు దొరల దోపిడీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ వీరోచితంగా పోరాడిందని అన్నారు. నాడు కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచారని అన్నారు. చిట్యాల ఐలమ్మ పండించిన పంటను దొరలు దోచుకుంటుంటే కమ్యూనిస్టుల నాయకత్వాన చిట్యాల ఐలమ్మ దొరలకు వ్యతిరేకంగా పోరాడి తన పంటను కాపాడుకున్నదని గుర్తు చేశారు.నేటి మహిళాలో కానికి స్ఫూర్తి వీరనారి ఐలమ్మని ఆమె స్ఫూర్తితో మహిళా సమస్యలపై హక్కులపై చట్టాల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, పూర్ణిమ దేవి, ఏజే గౌతమి, ఐద్వా పట్టణ ఆఫీస్ బేరర్స్ జి రాధా, సక్కుబాయి, గడ్డం నాగలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు గణపతమ్మ, డి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## పెద్దిపల్లి గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల రామానుజవరం గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో బుధవారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది.

ఈ సంధర్భంగా డిజిఎం(పర్సనల్) ఎస్. రమేశ్ మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా పెద్దపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి మొత్తం 54 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించటం జరిగింది. ఈ వైద్య శిభిరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరిగింది. మణుగూరు ఏరియా పరిసర ప్రాంత గ్రామస్తులకు అందిస్తున్న ఉచిత వైద్య శిభిరాలను మరింతగా విస్తృత పర్చడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రస్తుతం ప్రబల్లుతున్న సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పాటించవలసిన పరిసరాల, గృహ మరియు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించవలసిన ఆవశ్యకత పై సింగరేణి వైద్యులు ఇన్నయ్య గ్రామస్తులకు అవగాహన కలిపించడం జరిగిందని డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డా. ఇన్నయ్య , ఏరియా హాస్పిటల్ స్టాఫ్ నర్స్ ఆర్ అనంత లక్ష్మి, సేవ కో ఆర్డినేటర్ కె. వీ. మారేశ్వర రావు, ఏరియా హాస్పిటల్ సిబ్బంది రవి, ఆయా రామ,శ్రవణ్ కుమార్, పెద్దపల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన-జి ఎం. షాలేం రాజు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 10, కొత్తగూడెం ఏరియాలో 2025- 26 వార్షిక సంవత్సరంన కు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ లో (బుధవారం)న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు క్రీడలు కబడ్డీ బాల్ బ్యాడ్మింటన్ లతో ఈ వార్షిక సంవత్సరం లోని యూపీఎస్%ఉ%జి ఏ క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని క్రీడలలో పాల్గొనడం వలన ప్రతి విషయంలోనూ పాజిటివ్ థింకింగ్ పెరుగుతుందని అందువలన మన వ్యక్తిగత జీవితాలలో ఉన్నత స్థాయిలో ఉండడానికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలియజేశారు. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఇటువంటి ప్రమాదాలు (దెబ్బలు) తగిలించు కోకుండా పాల్గొనాలన్నారు, క్రీడలలో పాల్గొను ప్రతివారు పాజిటివ్ థింకింగ్ తో పాల్గొనాలని రీజినల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ లో జరుగు క్రీడలలో పాల్గొని కొత్తగూడెం ఏరియాకు కీర్తి ప్రతిష్టాలు పెంపుందించాలన్నీ క్రీడాకారులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివైపిఎం జి. హరీష్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ ఎం.సి పోస్నేట్, యూనియన్ ప్రతినిధులు స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ భూక్యా.భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, వివిధ క్రీడాల కెప్టెన్స్, క్రీడలలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ తెగింపు పోరాటం నేటితరానికి ప్రేరణ భూమి, భుక్తి, తెలంగాణ విముక్తికోసం ఐలమ్మ

- పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 10,** దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి ప్రేరణ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్లో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భక్తి కోసం, తెలంగాణ విముక్తికోసం చాకలి ఐలమ్మ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆనాటి భూసామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అగ్ర కులాలు, పెత్తందారుల పెత్తనానికి ఎదురునిలిచి పోరాడిన ధీరశాలి ఐలమ్మ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తన అఖరి శ్వాస వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. వెనుకబడిన సమాజానికి వెలుగురేఖ, చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కె రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, నేరెళ్ల రమేష్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు శాపావట్ రవి, ఎస్ కె ఖయూమ్, కె రామకృష్ణ, బాజాజు రవి, వినయ్, సోమయ్య, జహీర్ తదితరులు పాల్గొన్నారు.ద

# బీఎస్పీలో జాయిన్ అయినా రాచూరి వెంకట్ యాదవ్.

- బీసీలను చట్ట సభల్లోకి పంపించడం కోసం పెట్టబడ్డ ఏకైక పార్టీ బీఎస్పీ.
- బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే బహుజనుల అభివృద్ధి సామాజిక న్యాయం జరుగుతుంది.
- కొండా చరణ్ బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 10,**పట్టణ కేంద్రంలోని బిఎస్పి నియోజకవర్గ కార్యాలయం లో బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షుడు కొండ చరణ్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని మనుబోతుల చెరువు గ్రామానికి చెందిన రాసూరి వెంకట యాదవ్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది ముందుగా కొండా చరణ్ పార్టీ కండువా కప్పి వెంకట యాదవ్ ని సాదరంగా పార్టీలో ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ వెంకట్ యాదవ్ బహుజన్ సమాజ్ పార్టీలోకి రావడం ఆయన చైతన్యానికి నిదర్శనమని అన్నారు వెంకట్ యాదవ్ నాయకత్వంలో బహుజన సమాజ్ పార్టీ ఎంతో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని ఎస్సీ ఎస్టీ బిసి మత మైనారిటీ ప్రజల ఐక్యతకు వెంకట్ యాదవ్ నియామకం యంతో దోహక పడుతుందని తెలిపారు వెంకట్ యాదవ్ కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ నిరంతరం అండగా ఉంటుందని వెంకట్ యాదవ్ సేవలను ప్రజలు వినియోగించు కోవాలని వెంకట్ యాదవ్ నాయకత్వాన్ని బలపరచాని బహుజన్ సమాజ్ పార్టీని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నూతనంగా భద్రాచలం పట్టణ బీఎస్పీ అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న రాసూరి వెంకట యాదవ్ మాట్లాడుతూ పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం బహుజనుల ఐక్యత కోసం బహుజనుల రాజ్యాధికార సాధన కోసం నిరంతరం పాటు పడతానని భద్రాచల పట్టణ అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు బెహన్జి మాయావతి ఆదేశాల మేరకు ఉక్కు క్రమశిక్షణతో పార్టీని ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు సమాజంలో ఎవరు ఎంతో వారికంత వాటా దక్కాలని సర్వజనహితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో ముందుకు వెళుతున్న బిఎస్పీ నీ ఆదరించాలని తద్వారా సమాజంలో సమానత్వం నెలకొల్పే దానికోసం ప్రజలు తమవంతు కృషి చేయాలని కోరారు

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) సెప్టెంబర్ 10:**ఆనాడు భూస్వాములకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరశాలి , వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం ఆకుల ఇంద్రసేనా రెడ్డి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా చౌటుప్పల పట్టణం లోని బస్టాండ్ ప్రాంగణంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడుతూ కొంగు నడుము చుట్టి దేశ్ ముఖ్ దొరలని తరిమికొట్టి, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన బహుజన వీరశాలి చాకలి ఐలమ్మ అని ఇంద్రసేనారెడ్డి అన్నారు.మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకరాచారి, రజక సంఘం నాయకులు బాతరాజు యాదయ్య, అంజయ్య,,పాలమాకుల అశోక్, కానుగు శివ, మెలిగే బసవయ్య, తూర్పాటి శంకర్, వర్కాల రాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలైన 100రోజులప్రత్యేక. కార్యాచరణవిజయవంతంగా పూర్తి అయింది



- ఈ సందర్భంగా ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా ముగింపు కార్యక్రమాలు

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** :జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి గారు కార్యక్రమానికి నేతృత్వం వహించి, ప్రతి వార్డులో సద్వినియోగంగా పనిచేసిన వార్డు అధికారులు, పారిశుద్య సిబ్బంది. సేవలనుకొనియాడారుప్రజల భాగస్వామ్యంతో మున్సిపాలిటీ అభివృద్ధిలో ముఖ్యమైన మెరుగులు దిద్దినట్లు. తెలిపారు. కార్యక్రమంలోభాగంగావ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన రెసిడెన్షియల్.స్కూల్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో పాత్ర పోషించిన పారిశుద్య కార్మికులకు ప్రత్యేక సన్మానాలు అందించారు. లలిత కళా నాట్యమండలి ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ముగింపు వేడుకల్లో డిప్యూటీ ఈఈ శ్రీ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారి శ్రీ నాగేశ్వరరావు, ఇతర మున్సిపాలిటీ అధికారులు, కార్యక్రమ సిబ్బంది, ఆర్ పి లు పాల్గొన్నారు. ప్రజలసహకారంతో నగరఅభివృద్ధిసాధ్యమవుతుంది. పారిశుద్య పరిరక్షణ, నీటి సరఫరా,అవగాహనకార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలి,అని కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ వందరోజుల కార్యాచరణ. మున్సిపాలిటీలోపారిశుద్యానికి, ప్రగతికి బలమైన పునాదులుగా నిలిచిందని. అధికారులుఅభిప్రాయపడ్డారు.

# నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ వినతిపై సమస్యలు పరిష్కారం .

**సెప్టెంబర్ 10 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ వినతిపై, ముస్లిం శ్మశానవాటికలో చెట్లను కొట్టివేసి సమాధులపై పడేసిన చెట్లను నారాయణఖేడ్ మునిసిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, శ్మశానవాటికలో పిచ్చి ముక్కలు, తొలగించి, విద్యుత్ దీపాలను సక్రమంగా ఏర్పాటు చేసి, శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్‌ను కోరారు. అదనంగా, తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అహ్మద్, సల్మాన్ పటేల్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.



## ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు



**సి.కే న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య** :ఖమ్మం టు పొద్దుటూరు , తూటుకుంట్ల బస్సును పున ప్రారంభించాలని ఈరోజు ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ కు చింతకాని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో %ణ్ఖీ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ ,%ణ్ఖీ×% ఖమ్మం జిల్లా మాజీ సహాయ కార్యదర్శి గడ్డం విజయ్,చింతకాని సిపిఎం మండల నాయకులు మద్దినేని బసవయ్య, పులి యజ్ఞనారాయణ,జమ్ముల దామోదర్ రెడ్డి, కొప్పుల వీరయ్య, తాలూరి వెంకటేశ్వర్లు, బోనకల్ మండలం మాజీ ఎంపీపీ తాలూరి రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పొనుకుల సుధాకర్, వరుణ్ ... తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారులతో సమావేశం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.

వలిగొండ యంపిడివో కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులతో మరియు స్పెషల్ ఆఫిసర్స్ తో, నూతనంగా నియమితులైన గ్రామ పాలన అధికారులతో నిర్వహించిన సమావేశంలో హాజరై గ్రామాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు.

గ్రామాలలో కరెంట్ సమస్య, నీటి సమస్య, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలియజేసారు...

నూతనంగా నియమితులైన గ్రామా పాలన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు..



ఈ సమావేశంలో ఎమ్మార్వో, యంపిడివో, యంపివో పాల్గొన్నారు..

## రావుల శ్రీనివాస్ చైతన్యల ఏకైక పుత్రిక నూతన పట్టు వస్త్ర అలంకరణ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూర్ యం లో పిఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో రావుల శ్రీనివాసు చైతన్య వారి ఏకైక పుత్రిక గీతిక కు వస్త్రాలంకరణ ఎంతో ఘనంగా జరిగాయి బంధువులు మిత్రులు మీడియా మిత్రులు ఎంతో ఘనంగా రావుల చైతన్య శ్రీనివాసు పుత్రిక గీతికను బంధుమిత్రువులు ఆశీర్వదించారు

## శీలం రాధాకృష్ణ కి నివాళులర్పించిన సిపిఐ జిల్లా నాయకులు.



**సి.కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:**చింతకాని మండలం కొదమూరు గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ నాయకులు శ్రీలం రాధాకృష్ణ గారు (39) గుండెపోటుతో నిన్న సాయంత్రం మృతి చెందినారు వారి పార్థివదేహానికి పూలదండ వేసి నివాళులర్పించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపూడి రవి సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు కొల్లి సీతయ్య సిపిఐ మండల నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ నక్కనబోయిన సుజాత కృష్ణ మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ నాగార్జున శ్రీను గ్రామ మాజీ ఉప సర్పంచులు అనుబోతు వీరబాబు పరబ్రహ్మాచారి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి నీరుడు గోవిందరావు గ్రామ నాయకులు చిట్టిమోతు కొండలు సన్నగుంట్ల వెంకటేశ్వర్లు శ్రీలం ఉపేందర్ భాను సంపత్ వారి కుటుంబ సభ్యులు రాములమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నాగారంలో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా 52 మంది రక్తదానం



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలవుతున్న 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖాన ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని వివేకానంద బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 52 మంది ప్రజలు మరియు కార్యాలయ సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి స్వయంగా రక్తదానం చేయడం విశేషం. రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, ఇతర మున్సిపల్ సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వెలిగండ్లలో పార్టీ అధ్యక్షుడికి తండ్రి మృతి - నివాళి



సి కే న్యూస్ వెలిగండ్ల మండలం, సెప్టెంబర్ 10:వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షుడు ముక్కు వెంకటేశ్వర్లురెడ్డి తండ్రి నిన్న రాత్రి మృతి చెందారు. ఈ నేపథ్యంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు కీసరి రమణారెడ్డి తదితరులు నివాసానికి చేరుకుని పూలమాలలు సమర్పించి నివాళి అర్పించారు. విషయం ఎమ్మెల్యే డా. ఉగ్ర దృష్టికి చేరగానే, ఆయన ఫోన్‌లో పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లురెడ్డిని పరామర్శించారు.

## రైతులు భూమి శిస్తూ చెల్లించాలి

- తాసిల్దార్ శ్రీనివాసులు.



నందవరం మండలం సి కే న్యూస్ రైతులు భూమిశిస్తూ సకాలంలో చెల్లించాలని తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు.

రెవెన్యూ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు.రైతులు భూమి శిస్తు చెల్లించెల విఆర్ఓలు,విఆర్ఏలు అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామాలలో దండోరా వేయించాలని తెలియజేశారు.గ్రామాల వారిగా చెల్లించవలసిన భూమిశిస్తూ బకాయిలు వివరాలు నందవరం 54 లక్షలు,హాలహరి 34,టి సోమలగూడూరు 30,కనకవీడు 24,గంగవరం 25, ఇబ్రహీంపురం మూడు లక్షల 40 వేల రూపాయలు నదికేరవాడి గ్రామం ఒక లక్ష 40 వేలు,మాచాపురం రెండు లక్షల 20000 వేలు,నాగలదిన్నె గ్రామం 30 లక్షల పైన ఉంటుందని తాసిల్దార్ శ్రీనివాసులు తెలియజేశారు.రైతులు దగ్గర నుంచి బకాయిలు వసూలు చేయాలని గ్రామ తలారులను మరియు గ్రామ వీఆర్వోలను ఆదేశించారు.రిసర్వే డీటీ మహేష్,ఆర్ఐ రవీందర్ రెడ్డి,ఏ ఎస్ ఓ సూర్య ప్రకాష్, విఆర్వోలు,సర్వేలు,తలార్లు లో పాల్గొనడం జరిగింది.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి..



ఎల్బీనగర్, సి కే న్యూస్:తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలను మన ఆలోచన సాధన సమితి నాయకులు పెద్దఊర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మా ఊళ్లోనే మన ఆలోచన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి మన ఆలోచన సాధన సమితి నాయకులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని యువత ,మహిళలు ముందుకు రావాలని మన ఆలోచన సమితి వ్యవస్థాపకులు కటక నరసింహారావు పిలుపునిచ్చారు. బిసి కులాలను చైతన్య పరచి రాజ్యాధికారం సాధించడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యమని వారు అన్నారు. సమాజ హితం కోరేవారు కవులు కళాకారులు మేధావులు కర్షకులు అందరూ తమతో కలిసి రావాలని నర్సింగ్ రావు పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ ఆశయాలను అందరూ ముందుకు తీసుకుపోవాలని అన్నారు.

భూమికోసం భుక్తి కొరకు పోరాటం చేసిన పోరాట యోధులు చాకలి ఐలమ్మ అని అన్నారు.అమర వీరులు చేసిన పోరాటాలను, త్యాగాలను నేటి తరానికి తెలియ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్,నిమ్మల సత్యం,రజక నాయకులు తుమ్మలపల్లి నారాయణ, మాచర్ల ఉప్పలయ్యా, కెతురి వెంకటేష్, గోవిందు వెంకట్, లక్ష్మణ్, నాగేష్, వెంకటేష్, విజయ్ భాస్కర్, బిసి నాయకులు నక్క కాశినాథ్, వెంకటేష్ యాదవ్, నరహరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ లెవల్ కు మొదటి విడతగా 1,00,000/- రూపాయలు మంజూరు

సి కె న్యూస్, చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య: ఈరోజు చింతకాని మండలం, చిన్నమండవ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా మొదటివిడత గా బేస్మెంట్ లెవెల్ పూర్తయిన సందర్భంగా ఇద్దరు లబ్ధిదారులకు 1. మోచర్ల మాణిక్యమ్మ , 2 వ లబ్ధిదారు కాశీమాల దేవమణి కు మొదటి బిల్లు కు గాను 1,00,000 రూ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ మరియు కార్యకర్తలు కాశీమాల అశోక్, మోచర్ల హరీష్ బాబు, కాశిమల సంజీవరావు, అమడాల కొండలు తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# చాకలి ఐలమ్మ సత్తనపల్లి రామకృష్ణ ఆశయాలు కొనసాగిద్దాం..

ఎమ్మిగనూరు :సి కే న్యూస్ సెప్టెంబర్ 10:చాకలి ఐలమ్మ సత్తనపల్లి రామకృష్ణ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశేఖర్. ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధప్ప రజక మహిళా నాయకురాలు ఎల్ఎస్ రత్నమ్మ , సిహెచ్ రామన్న పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో చాకలి ఐలమ్మ రామకృష్ణ. గార్ల వర్ధంతి సభ ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సి హనుమంతు. అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలమ్మ రామకృష్ణ గార్ల చిత్రపటాలకి పూలమాలవేసి నాయకులు నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం సాయుధ రైతాంగ పోరాటంలో తన వంతు పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ ఈతరం మనం చరిత్ర గుర్తుపెట్టుకోవాలి ఆమె జీవిత చరిత్ర భావితరాలకు తెలియజేయాలి తన పోరాట పటిమతో రజకులకు ఘన కీర్తిని సంపాదించి పెట్టిన మన రజక వీర వనిత చాకలి ఐలమ్మ చరిత్ర ఆంధ్ర తెలంగాణలకే కాక యావత్ భారతదేశంలో ఉన్న రజకులకు గర్వకారణం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1819 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లాలో రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామం లో వీర వనిత చాకలి ఐలమ్మ గారు జన్మించిన్నారు. నల్లగొండ జిల్లా జనగామ తాలూకా పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల నరసయ్య తో 14 సంవత్సరాల వయసులో వివాహం చేశారు ఆమె వివాహం అనంతరం భర్తతో పాటు కలిసి ఆనాటి భూస్వాముల సహకారంతో ప్రజలపై దాడులు చేస్తున్న నిజాం నవాబుకు సంబంధించిన రజాకార్లకు వ్యతిరేకంగా ఆమె పోరాటంలో పాల్గొన్నారు అప్పటికే రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టుల సహకారంతో నిజాం నవాబు గద్దె దిగాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ఆంధ్ర మహాసభ జరుపుతున్న పోరాటంలో వీర వనిత చాకలి ఐలమ్మ ఆమె భర్త ఇద్దరు పాల్గొన్నారు ఆ పోరాటంలో వీర వనిత చాకలి ఐలమ్మ ఆ నాటి కమ్యూనిస్టు నాయకులతో కలిసి పోరాటాలు సాగించారు తదుపరి నిజాం సైన్యం అయినా రజాకార్లు స్థానిక భూస్వామ్యల గుండాలతో కలిసి ఆమె ఇంటి పై దాడి చేసి ఇంట్లో వస్తువులను దోచుకుని ఇంటికి నిప్పు పెట్టారు ఈ దాడి నుండి ఆమె తప్పించుకున్నది కానీ ఆమె కుమార్తె సోమ నరసమ్మ రజాకార్ల చేతిలో అత్యాచారానికి బలైనది. ఆ తదుపరి జరిగిన పోరాటంలో పోలీసులు వీర వనిత చాకలి ఐలమ్మ భర్తను పట్టుకొని పోలీసులు పెట్టిన నిచిత్రహింసలకు తట్టుకోలేక మరణించాడు. ఈ ఘటనతో మరింత చురుగ్గా పని చేయాలని నిర్ణయించుకుంది ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో పాలకుర్తి విసునూరు దేశ్ముఖ్ నరసింహారెడ్డి ఎదుర్కొని వారి వారి దగ్గర ఉన్న ధనం భూములను పెద్ద ఎత్తున పేదలకు పంపిణీ చేయడంలో ఆమె కృషి ఉన్నది భూమికోసం భుక్తి కోసం స్వాతంత్రం కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న ఆమెకు స్వాతంత్రం అనంతరం తగిన గుర్తింపు గౌరవం లేక పోలేదు దు ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనమందరం కూడా తెలుసుకోవలసిన అవసరం ఉన్నది రైతాంగ సాయుధ పోరాటం ఫలితంగా నిజాం నవాబులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలకు 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారు ఇది ప్రపంచ వ్యాప్తంగా చాకలి ఐలమ్మ గారికి ఒక మంచి గుర్తింపు తెచ్చింది 1985 సెప్టెంబర్ 10 తారీకు నాడు అనారోగ్యంతో ఆమె మరణించారు.లి

2000 సంవత్సరం ఆగస్టు 28 వ తేదీన ఆనాటి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి నందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వామపక్షాలు ప్రజా సంఘాలు చేతి వృత్తి దారులు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా అప్పటి ప్రభుత్వం కర్కశంగా అసెంబ్లీకి పోయె ముట్టడి సందర్భంగా బషీర్ బాగ్ వద్ద ప్రభుత్వం వ్యవహరించిన పోలీసులు కాల్పులతో సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డిల లకు బుల్లెట్ తుపాకీ ఫిరంగుల గాయాలతో అక్కడికక్కడే ఇద్దరు చనిపోవడం జరిగింది రామకృష్ణ గారికి బలమైన తలకు బుల్లెట్ తిరగడం వల్ల పది రోజుల తర్వాత కోలుకోలేక 8-9- 2000 సంవత్సరంలో సత్తనపల్లి రామకృష్ణ గారు తుది శ్వాస విడిచారు అతెలియజేస్తుంద వృత్తిదారుల సంఘం ఉమ్మడి రాష్ట్ర కన్వీనర్గా బాధ్యతలు చూస్తున్నా రామకృష్ణగారు చనిపోవడం చాలా బాధాకరం కనుక నేటి తరం వారి ఆదర్శాలను కొనసాగించాలి వారికి మనం నిజమైన నివాళు లర్పించారు అంటే వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు

లిస్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయిన నేటికి కూడా రజకులపై దాడులు సాంఘిక బహిష్కరణ జరుగుతున్నాయి వీటిని నివారించడంలో ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు కనుక ఎస్సీ ఎస్టీ తరహాలో రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక పోతే భవిష్యత్తులో రజక వృత్తిదారుల సమీకరించి ప్రభుత్వం పైన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు, అనంతరం 2025 వ సంవత్సరంలో డీఎస్సీ లో టీచర్ ఉద్యోగా లు సాధించిన రజక వృత్తిదారుల బిడ్డలకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంటి డాక్టర్ భరత్, హెడ్మాస్టర్ విరుపాక్షి ఎంఈఓ, నాగప్ప, కర్నూల్ జిల్లా ట్రెజరర్ సిహెచ్ శ్రీనివాసులు. కర్నూల్ ఓల్డ్ సిటీ కార్యదర్శి సి.జయమ్మ న్యూ సిటీ కార్యదర్శి సి. శేషాద్రి. ఉపాధ్యక్షుడు సి. పర్ల సుంకన, గూడూర్ సురేష్ అశోక్ ఆదోని ఈరన్న. హొళగుంద్ద నాగరాజు. గోపాల్. బెలగల్ రామకృష్ణ, మహేష్. సంత కుద్లూరు చిదానంద,రేణుక, పుష్ప, తిమ్మాపురం ఊరుకుంద, నరసింహులు, వెంకటేష్, ఎమ్మిగనూరు పట్టణ రజక సంఘం నాయకులు అయ్యప్ప బజారి వీరన్న నరేష్ మహిళలు పెద్ద ఎత్తున వృత్తిదారులు పాల్గొన్నారు

## పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక... తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ..

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్...



ఎల్బీనగర్, సి కే న్యూస్భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగువను, పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో వారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్తకుర్మ శివకుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల జంగయ్య సశేష్ వర్ధన్ నవనీత శ్రీనివాస్ ఎరుకలి రవి వెంకట్ సైదులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కిసాన్ అగ్రి మాల్, కోరమండల్, లలో అందుబాటులో యూరియా

- రైతులకు అందుబాటులో యూరియా. మండల
- తాసిల్దారు, కె శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి సరిత.



నందవరం మండలం సి కే న్యూస్ నందవరం మండల కేంద్రం లో 12.6 మెట్రిక్ టన్నులు యూరియా రావటం జరిగింది,

శివ కిరణ్ ట్రేడర్స్ నాగలదిన్నె వారి నందు 8 మెట్రిక్ టన్నులు, నందవరం కిసాన్ అగ్రిమాల్ నందు 5 మెట్రిక్ టన్నులు మరియు నందవరం కోరమాండల్ నందు 5 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉన్నది కాబట్టి రైతులెవరు ఆందోళన చెందకుండా యూరియా తీసుకోగలరని తెలిపారు. రైతులు కూడా అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయవలసిందిగా కోరారు.ఎరువుల డీలర్స్ కూడా ప్రతి రైతుకు పంట విస్తీర్ణం బట్టి యూరియా బస్తాలు ఇవ్వవలెను.మూడు బస్తాలకు మించి ఇవ్వకూడదు. ఇచ్చిన రైతుల ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ తప్పకుండ తీసుకోవాలి. ఎరువుల అమ్మకాలు ఇ పాస్ యంత్రాల ద్వారా మాత్రమే చెయ్యాలిని తెలియజేశారు.

# రైతులకు అండగా ఉంటాం..

మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి..

ఎల్బీనగర్, సి కే న్యూస్పండ్ల మార్కెట్ కు వచ్చే రైతులకు అండగా ఉంటామని చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బాటసింగారం పండ్ల మార్కెట్ ను బుధవారం అధికారులతో కలిసి గడ్డన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండ్ల మార్కెట్ కు వచ్చే వివిధ రకాల పండ్ల దిగుమతులను అదేవిధంగా చెక్ పోస్ట్ లలో వచ్చే వాహనాల విధానంను పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పర్యవేక్షించారు. పండ్లను తీసుకువచ్చే రైతులతో దిగుమతులను దించే హమాలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర చారి, మార్కెట్ కార్యదర్శి ఎల్ శ్రీనివాస్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# గులాబీ బాస్ నిర్ణయమిదే

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ లోనే ఉండి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దూరంగా ఉండాలని నిర్ణయించిన కేసీఆర్ భవిష్యత్ ప్రణాళికపై కూడా నేతలతో ప్రతిరోజూ చర్చిస్తున్నారు. హరీశ్ రావు లండన్ నుంచి వచ్చిన తర్వాత ఫామ్ హౌస్ లో కేసీఆర్ తో భేటీ అయ్యారు. కల్వకుంట్ల కవిత విషయంపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కూడా చర్చిస్తున్నారు. ఈ నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండటంతో విజయం దక్కించుకోవడంపైనే ఆయన చర్చలు జరుపుతున్నారని సమాచారం. తన కుమార్తె కవిత ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చిస్తున్నారు.


**సీబీఐ విచారణపై..**

కాళేశ్వరం విషయంలో సీబీఐ ఏం చేస్తుందన్నది ఇప్పుడు బీఆర్ఎస్ లో చర్చ జరుగుతుంది. కాళేశ్వరంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి, కేంద్ర హోం శాఖకు లేఖ రాసింది. అయితే సీబీఐ ఇంత వరకూ నిర్ణయం తీసుకోలేదు. సీబీఐ విచారణకు స్వీకరిస్తుందా? లేదా? అన్నది తెలియలేదు. సీబీఐ విచారణకు కోర్టు అడ్డంకులు కూడా లేవు. సీబీఐ డైరక్టర్ కూడా హైదరాబాద్ వచ్చి స్థానిక అధికారులతో మాట్లాడారు. ఏం మాట్లాడారు%ొ%. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు ఎప్పుడు అంశంపై ఆదేశాలు ఇచ్చారా అన్నదానిపై స్పష్టత లేదు. కానీ ఆయన పర్యటన బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠకు కారణం అవుతోంది. సీబీఐ ఎంట్రీ ఇస్తే ఏంచేయాలన్న దానిపై కూడా సమాలోచనలు చేస్తున్నారు.

**అప్పుడే జనంలోకి...**

అయితే కేసీఆర్ మాత్రం ఇప్పట్లో జనంలోకి వచ్చే అవకాశాలు లేవని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా ఆయన జనంలోకి రారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఆరోగ్య సమస్యల దృష్ట్యా కేసీఆర్ మరికొద్ది రోజులు ఫామ్ హౌస్ లోనే ఉంటారని, బయటకు రారని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేత ఒకరుచెప్పారు. అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనైనా పర్యటించాలని నేతలు కేసీఆర్ ను కోరుతున్నారు. అప్పుడే పార్టీలో జోష్ పెరుగుతుందని అంటున్నారు. అయితే దీనిపై కేసీఆర్ నుంచి స్పష్టమైన సంకేతాలు మాత్రం రావడం లేదు. ఏదైనా ఉప ఎన్నికలు వస్తే తప్ప ఆయన ఇపట్లో బయటకు వచ్చే అవకాశం లేదని, స్థానిక సంస్థల ఎన్నికల పర్యవేక్షణ మొత్తం కేటీఆర్ చూసుకుంటారని కేసీఆర్ నేతలకు చెబుతున్నారని తెలిసింది. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!



వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియో పోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొకోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.

# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి దయాబెటిస్? సమస్య. చాలా మంది దయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్ల ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బొహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు దయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 దయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 దయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.
మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు

**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

అధిక రక్తపోటుతో అధిక ముప్పు

పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే

చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు



# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

# రవితేజ ఆ రిస్క్ చేస్తాడా?

హిట్టూ ఫ్లాపుతో సంబంధం లేకుండా వరుస పెట్టి సినిమాలు చేసే హీరోల్లో మాస్ మహారాజా రవితేజ కూడా ఒకరు. అయితే గత కొన్ని సినిమాలుగా రవితేజ ఖాతాలో సరైన హిట్ అన్నది లేదు. ధమాకా తర్వాత రవితేజకు మరో హిట్ పడలేదు. ఆ సినిమా తర్వాత మాస్ మహారాజా పలు సినిమాలు చేసినప్పటికీ అవన్నీ ఆయనకు నిరాశనే మిగిల్చాయి.



తారా సుతారియా యొక్క టైమ్‌లెస్ అవుట్‌ఫిట్ ప్రతి చూపును దొంగిలిస్తుంది

**ఆగస్ట్ 27 నుంచి మాస్ జాతర వాయిదా**

అయితే ప్రస్తుతం రవితేజ మాస్ జాతర అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ నిర్మిస్తోన్న ఈ సినిమాపై ముందు నుంచి మంచి అంచనాలే ఉన్నాయి. వాస్తవానికి మాస్ జాతర సినిమా ఆగస్ట్ 27న రిలీజ్ కావాల్సింది కానీ షూటింగ్ పెండింగ్ ఉండటంతో వాయిదా పడింది.



**బాహుబలి ది ఎపిక్ తో పోటీ?**

ఆగస్ట్ నుంచి సినిమాను వాయిదా వేస్తూ త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ నేపథ్యంలో మాస్ జాతర రిలీజ్ డేట్ గురించి ఇప్పుడో వార్త వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, మాస్ జాతర బాహుబలి ది ఎపిక్ సినిమాతో పోటీ పడనున్నట్టు తెలుస్తోంది. బాహుబలి ది ఎపిక్ రిలీజ్ కానున్న అక్టోబర్ 31 నాడే ఈ సినిమా కూడా రిలీజ్ కానుందని వార్తలు వినిపిస్తున్నాయి.అయితే బాహుబలి ది ఎపిక్ అనేది రెగ్యులర్ రీరిలీజ్ సినిమా కాదు, రెండు భాగాలుగా వచ్చిన బాహుబలి సినిమాను మొత్తం ఎడిట్ చేసి, కొన్ని డిలీట్ చేసిన సీన్స్ ను కూడా యాడ్ చేసి దీన్ని రిలీజ్ చేస్తున్నారని చెప్తున్నారు. కాబట్టి బాహుబలి ది ఎపిక్ కు నెవర్ బిఫోర్ హైప్, క్రేజ్ ఉండే ఛాన్సుంది. దాంతో పాటూ రాజమౌళి ఈ సినిమా కోసం ప్రమోషన్స్ ను కూడా సరికొత్తగా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రవితేజ తన సినిమాను రిలీజ్ చేస్త ఆ ఎఫెక్ట్ కచ్చితంగా కలెక్షన్లపై పడే ప్రమాదముంది. మరి రవితేజ ఆ రిస్క్ చేస్తాడో లేదో చూడాలి.



పరమ్ సుందరి కోసం జాన్వీ కపూర్ పాస్టెల్ చీరలో తలదా చుకుంది

# అనిరుధ్‌పై సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఆగ్రహం...!



కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచంద్రన్ పై సూపర్ స్టార్ విజయ్ ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ విషయంలో ఆయన చిన్న చూపు చూపిస్తున్నారు అనే విమర్శలను వారు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఆయనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజయ్ ఫ్యాన్స్ విషయంలో ఆయన చాలా చులకన భావంతో ఉన్నారు అనిపిస్తుందని వారు ఆరోపిస్తున్నారు. విజయ్ ఫ్యాన్స్ గత ఏడాది కాలంగా ఎదురు చూస్తున్న లియో సినిమా ఓఎస్టీ విడుదల చేయడం లేదని, నిన్న కాక మొన్న వచ్చిన కూలీ సినిమా యొక్క ఓఎస్టీ విడుదలకు అనిరుధ్ డేట్‌ను ఫిక్స్ చేశాడు. దీన్ని బట్టి ఆయన విజయ్ సినిమాకు ఎంత ఎఫర్ట్ పెట్టాడు, రజనీకాంత్ సినిమాకు ఎంత ఎఫర్ట్ పెట్టాడో అర్థం అవుతోంది అంటూ విజయ్ అభిమానులు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.

**లియో ఒరిజినల్ సౌండ్ ట్రాక్ కోసం ఫ్యాన్స్ ఎదురు చూపులు**

ఈమధ్య కాలంలో స్టార్ హీరోల సినిమాల యొక్క ఓఎస్టీలను విడుదల చేయడం పరిపాటిగా వస్తుంది. ఒరిజినల్ సౌండ్ ట్రాక్ లను విడుదల చేయడం ద్వారా అభిమానులు ఆ సౌండ్ ట్రాక్‌తో సోషల్ మీడియాలో తమ అభిమాన హీరో వీడియోలను క్రియేట్ చేసుకుంటూ ఉంటారు. ఒరిజినల్ సౌండ్ ట్రాక్ ను విడుదల చేయడం ద్వారా సినిమా గురించి మళ్లీ చర్చ జరిగే అవకాశాలు ఉంటాయి. అందుకే ప్రతి స్టార్ హీరో సినిమా విడుదల అయిన సమయంలో అభిమానులు ఓఎస్టీ ని విడుదల చేయాలని మ్యూజిక్ డైరెక్టర్‌లను కోరడం జరుగుతూ ఉంటుంది. కొందరు మ్యూజిక్ డైరెక్టర్స్ మొత్తం మ్యూజిక్‌ను రిలీజ్ చేస్తే కొందరు మాత్రం కొన్ని ముఖ్యమైన

**రజనీకాంత్ కూలీ ఓఎస్టీ రిలీజ్**

లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన సూపర్ స్టార్ విజయ్ యొక్క 'లియో' సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అందుకే విజయ్ అభిమానులు అప్పటి నుంచి ఇప్పటి వరకు లియో యొక్క ఓఎస్టీ ని విడుదల చేయాలని కోరుకుంటూ వస్తున్నారు. కానీ అనిరుధ్ రవిచంద్రన్ మాత్రం వరుస సినిమాలు చేస్తున్న కారణంగా లియో యొక్క ఓఎస్టీ పై శ్రద్ధ పెట్టలేక పోతున్నాడు అంటూ ఆయన సన్నిహితులు అంటున్నారు. కానీ ఇటీవల విడుదల అయిన రజనీకాంత్ కూలీ సినిమా యొక్క ఓఎస్టీ ని సెప్టెంబర్ 10న విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన చేశారు. అంటే రేపు కూలీ సినిమా యొక్క ఓఎస్టీ విడుదల కాబోతుంది. ఓటీటీ స్ట్రీమింగ్ కి ముందే ఓఎస్టీని విడుదల చేయడం ద్వారా అందరి దృష్టిని అనిరుధ్ ఆకర్షించబోతున్నారు.

**అనిరుధ్ పై విజయ్ ఫ్యాన్స్ ఆగ్రహం**

థియేటర్‌లోకి వచ్చి నెల కూడా కాకుండానే అప్పుడో ఓఎస్టీని విడుదల చేయడం అనేది ఖచ్చితంగా రజనీకాంత్ ఫ్యాన్స్‌కి చాలా పెద్ద గుడ్ న్యూస్. కానీ ఎందుకు లియో సినిమా విషయంలో అలా చేయడం లేదు అంటూ చాలా మంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ ఫ్యాన్స్ గత కొన్ని రోజులుగా
లియో ఒరిజినల్ సౌండ్ ట్రాక్స్ కోసం ఎదురు చూస్తున్నారు. వారు ఎంతగా విజ్ఞప్తి చేసినా అనిరుధ్ పట్టించుకోవడం లేదు. కూలీ సినిమా యొక్క ఓఎస్టీ విడుదల చేయబోతున్న నేపథ్యంలో విజయ్ ఫ్యాన్స్ మరోసారి సీరియస్‌గా ఈ విషయం గురించి చర్చిస్తున్నారు. మరి ఇప్పుడు అయినా అనిరుధ్ తన లియో సినిమా యొక్క ఓఎస్టీ విడుదల చేసేందుకు రెడీ అవుతాడా అనేది చూడాలి. ఇప్పటికీ లియో ఓఎస్టీ రాకుంటే ఖచ్చితంగా విజయ్ ఫ్యాన్స్ నుంచి మరింత తీవ్రమైన విమర్శలు ఎదుర్కోవాల్సి రావచ్చు.